శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

ఎంపిడిఓకి దేహశుద్ధి చేసిన మహిళలు

ఇందుకూరుపేట, సెప్టెంబర్ 8 ప్రభాతవార్త జిల్లాలోని ఇందుకూరుపేట మండలం ఎంపిడిఒగా విధులు నిర్వహిస్తున్న రఫీఖాన్ పంచాయితీ కార్యదర్శిపై లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని, బాధితురాలి బంధువులు ఎంపిడిఒకి దేహశుద్ధి చేశారు. గత రెండు సంవత్సరాలుగా కార్యదర్శి పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ ఫోన్‌లో వేధింపులకు గురి చేస్తుండడంతో బాధితురాలు కుటుంబసభ్యులకు తెలిపి ఆత్మహత్యయత్నానికి ప్రయత్నించింది. దీంతో ఆగ్రహించిన కుటుంబసభ్యులు ఒక్కసారిగా ఎంపిడిఒ కార్యాలయానికి వచ్చి దాడికి పాలుపడ్డారు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎంపిడిఒ గతంలో కూడా మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని అక్కడికి వచ్చిన మహిళలు ఆరోపించారు. రఫీకాన్ వికృత చేష్టలకు హద్దు అదుపులేకుండా పోయిందని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎంపిడిఓ స్థాయి వ్యక్తిని ఆఫీస్‌లో మహిళలు దేహశుద్ధి చేయడం జిల్లాలో సంచలనం అయింది. ప్రభుత్వ అధికారులు ఇలా వ్యవహరిస్తే ప్రజల్ని ఎవ్వరు కాపాడుతారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఎంపిడిఒను వెంటనే సస్పెండ్ చేయాలని బాధిత మహిళలు ఆందోళనకు దిగారు.

జిల్లా స్థాయి అవార్డు గ్రహిత కృష్ణవేణికి సన్మానం

సంగం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త సంగం మండలం గాంధీజనసంఘం హైస్కూల్‌లో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న డి కృష్ణవేణిని పాఠశాల ఉపాధ్యాయులు శాలువాలు కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. కృష్ణవేణి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయురాలుగా అవార్డు అందుకున్న సందర్భంగా ఆమెను ఘనంగా సత్కరించారు. కాంప్లెక్స్ స్థాయిలో ఉపాధ్యాయులందరు ఆమెను సన్మానించి అభినందనలు తెలిపారు.

బోగోలులో రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ ఆకస్మిక తనిఖీలు

బిట్రగుంట, సెప్టెంబరు 8 ప్రభాతవార్త జిల్లాలోని బోగోలు మండలం కప్పరాళ్ళతిప్పలో గురువారం రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సి.విజయప్రతాప్‌రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా పర్యటనలో భాగంగా కప్పరాళ్ళతిప్పలోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గోడౌన్‌లను, బాలయోగి గురుకుల బాలకల పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోడౌన్‌లలో బియ్యం నిల్వలను పరిశీలించడంతో పాటు వాటి నాణ్యతపై ఆరా తీశారు. అనంతరం గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు హాస్టల్‌లో అందిస్తున్న భోజనం వంటి వాటిపై ఆరా తీసి నాణ్యతా ప్రమాణంతో అందిస్తున్నారా లేదా పరిశీలించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ ఆధీనంలో ప్రజా పంపిణీ వ్యవస్థ, మధ్యాహ్న భోజన పథకం, అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే సరుకులు వంటి వున్నాయన్నారు. పాఠశాలలకు సంబంధించి మధ్యాహ్న భోజన పథకంలో ప్రత్యేక విటమిన్లతో కల్గిన బియ్యాన్ని సరఫరా చేస్తున్నామని అయితే వీటిపై చాలా చోట్ల ప్లాస్టిక్ బియ్యం సరఫరా చేస్తున్నారని అపోహలు వున్నాయన్నారు. ఇవన్ని కేవలం ఊహాజనితమేనని తాము అందించే ఆహారం విద్యార్థులకు మేధస్సును పెంచేందుకు, వారిలో చురుకుదనం కల్గించేందుకు ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో మధ్యాహ్న భోజన పథకం సంతృప్తిగా అమలవుతుందని ఎక్కడా లోటుపాట్లు లేవని ఆయన తెలిపారు. ఆయన వెంట డిప్యూటీ డైరెక్టర్ సురేష్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వెంకటేశ్వర్లు, కావలి ఆర్డీవో శీనానాయక్, ఫుడ్ అండ్ సేఫ్టీ మెట్రాలిజీ అధికారులు, తహశీల్దార్ లక్ష్మీనారాయణ, కావలి సిడిపివో పద్మజకుమారి తదితరులు పాల్గొన్నారు.

నీట్-2022లో డాక్టర్స్ మెడికల్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ

నెల్లూ్లరు,సెప్టెంబరు8 ప్రభాతవార్త-విద్య ఎన్‌టిఏ విడుదల చేసిన నీట్-2022 ఫలితాల్లో తిరుపతి, నెల్లూరు డాక్టర్స్ మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్‌ను సాధించి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా స్థానిక కళాశాలలో ర్యాంకులు సాదించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల చైర్మన్ బి.వి.కృష్ణారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ కె.రహీమ్ మాట్లాడుతు తమ విద్యార్థి డి. యశ్వంత్ 655మార్కులు, దృతి630, వి.మౌనీగణేష్ 622మార్కులు, పి.శేషసాయివర్ధిన్ 616, సాదించి ప్రతిభ కనపరిచారన్నారు. 25మంది విద్యార్థులు 550పైగా మార్కులు, 50మంది,500పైగా మార్కులు సాదించటం గర్వకారణమన్నారు. 450కంటే ఎక్కువ మార్కులను 150మంది సాధించారని, 100మందికి పైగా విద్యార్థులు మెడికల్ విద్యను అభ్యసించేందుకు అర్హత సాదించటం జరిగిందన్నారు. . ఇంతటి విజయాలు సాదించేదుకుకషిచేసినత అందరికి దన్యవాదాలు తెలిపారు. బవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించే దిశగా చర్య లు తీసుకుంటున్నామని స్పష్టంచేశారు. ర్యాంకులు సాదించిన విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించారు.

ఆర్మీ నియామకాలకు ఏర్పాట్లు సిద్ధం

నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త: సెప్టెంబరు నెల 15వ తేదీ నుంచి 26వ తేది వరకు స్థానిక ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో నిర్వహించనున్న భారత త్రివిధ దళాల్లో నియామకాలకు విచ్చేసే ఔత్సాహిక యువతకు అన్ని ఏర్పాట్లను సంసిద్ధం చేశామని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు. కార్యాలయం సమావేశ మందిరంలో ఇతర శాఖల అధికారులతో కలిసి సమీక్షా సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అగ్నిపథ్ పథకంలో భాగంగా భారత ఆర్మీ అథారిటీ వారి సూచనల మేరకు, జిల్లా కలెక్టరు చక్రధర్‌బాబు ఆదేశాలను అచరించి స్థానిక ఎసి సుబ్బారెడ్డి మైదానంలో అభ్యర్థుల కోసం శిక్షణ, మంచినీటి వసతి, వైద్యం, ఇతర సౌకర్యాలు కల్పించామని తెలిపారు. ఆర్మీ రిక్రూట్ మెంట్ జరిగే సమయంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, రక్షణ కోసం సిసి కెమెరాల ఏర్పాట్లు తదితర అంశాలను వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఏర్పాటు చేయనున్నామని కమిషనర్ తెలిపారు. రిక్రూట్‌మెంట్‌కు విచ్చేసే అభ్యర్థులు క్రమశిక్షణతో కూడిన వస్త్రాలు, క్లీన్ షేవింగ్‌తో హాజరు కావాలని, మొబైల్ ఫోన్లను ప్రాంగణంలో పూర్తిగా నిషేదించామని కమిషనర్ సూచించారు. ఈ సమావేశంలో సెట్నెల్ సీఈవో పుల్లయ్య, అదనపు ఎస్పీ శ్రీనివాసరావు, మెప్మా పిడి రవీంద్రబాబు, ఆర్‌అండ్‌బి, ఎపిఎస్‌పిడిసిఎల్, ఆర్‌టివో విభాగాల అధికారులు పాల్గొన్నారు.

అన్నం విలువ తెలియదు అందుకే క్యాంటీన్లు ధ్వంసం

నెల్లూరు సెప్టెంబర్ 8, ప్రభాతవార్త-వైద్యం వైసీపీ నేతలకు అన్నం విలువ తెలియదు కాబట్టే అన్న క్యాంటీన్లను ధ్వంసం చేస్తున్నారని తెలుగుదేశం పార్టీ మాజీ కార్పొరేటర్‌మామిడాల.మధు మండిపడ్డాడు. గురువారం నాలుగో డివిజనులో నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ శ్రీనివాసులురెడ్డి ఆదేశాల మేరకు అన్న క్యాంటీనును మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రక్తపాతం అధికార పార్టీ సృష్టిస్తున్నారని అన్నారు. చంద్రబాబునాయుడుకి అన్నం విలువ తెలుసు కాబట్టే నిరుపేదల కోసం ఐదు రూపాయలకే భోజనం పెట్టేందుకు అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేశారని కొనియాడారు. నారాయణరెడ్డి, మాల్యాద్రి, శీనయ్య, సందాని, లక్ష్మయ్య, అనిత, బలరామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపంపిణీ వ్యవస్థ తీరుతెన్నులు తెలుసుకొనేందుకే..

నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలును..అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం అమలును..ప్రజాపంపిణీ వ్యవస్థ తీరు తెన్నులను తెలుసుకొనేందుకే జిల్లాలో పర్యటిస్తున్నట్లు రాష్ట్ర ఆహార కమీషన్ చైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లాకు వచ్చిన ఆయన నెల్లూరులోని పలు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించిన ఆయన అక్కడ గర్భిణీలు-పిల్లలకు అందుతున్న పౌష్టికాహారం నాణ్యతను, బుజబుజనెల్లూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పెడుతున్న తీరును పరిశీలించడంతోపాటు కొత్తూరులోని పౌరసఫరాలసంస్థ గోడవున్‌లో బియ్యం నాణ్యతను పరిశీలించారు. బుజబుజనెల్లూరులోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన మధ్యాహ్న భోజనపథకం అమలు జరుగుతున్న తీరును పరిశీలించడంతోపాటు స్టాక్‌రిజిస్ట్రర్‌ను,

విద్యార్థుల హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడిన విజయప్రతాప్‌రెడ్డి భోజనం సక్రమంగా పెడుతున్నారా..అంటూ ప్రశ్నించారు. అనంతరం బుజబుజనెల్లూరు, వేదాయపాలెంలలోని అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించిన ఆయన పిల్లలు-గర్భిణీలు-బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు. తర్వాత వెంగళరావునగర్‌లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన రాష్ట్ర ఆహార కమిటీ చైర్మన్ విద్యార్థులకు పెడుతున్న మధ్యాహ్న భోజనంపై ఆరా తీశారు. అనంతరం కొత్తూరులోని పౌరసరఫరాలసంస్థ గోడవున్‌ను తనిఖీ చేసిన ఆయన అక్కడి సరకుల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా విజయప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలును..అంగన్‌వాడీ కేంద్రాలలో పౌష్టికాహారం అమలును..ప్రజాపంపిణీ వ్యవస్థ తీరు తెన్నులను తెలుసుకొనేందుకే జిల్లాలో పర్యటించడం జరుగుతోందన్నారు. కాగా చైర్మన్ వెంట ఈ కార్యక్రమాలలో జిల్లా పౌరసరఫరాలశాఖాధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాలసంస్థ మేనేజర్ పద్మ, జిల్లా విద్యాశాఖాధికారి రమేష్, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరక్టర్ ఉమామహేశ్వరి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి పరిమళ, ఫుడ్‌సేఫ్టీ అధికారి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్ఫూర్తి చంద్రన్న భరోసా మహానాడుని విజయవంతం చేయాలి

నెల్లూరు సెప్టెంబర్ 8, ప్రభాతవార్త-వైద్యం ఈ నెల 14, 15, 16 తారీఖుల్లో జిల్లాలో జరుగు ఎన్టీఆర్ స్ఫూర్తి చంద్రన్న భరోసా మహానాడును విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి. జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర, నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్‌లు పిలుపునిచ్చారు. గురువారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన ఉమ్మడి నెల్లూరు జిల్లా సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సోమిరెడ్డి.చంద్రమోహన్‌రెడ్డి, బీద.రవిచంద్ర, టీడీపీ జోనల్ ఫోర్ ఇన్‌చార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

అనగానే.సత్యప్రసాద్, ఒంగోలు, నెల్లూరు పార్లమెంటు కోఆర్డినేటర్ బీసీ.జనార్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానాడు కార్యక్రమంలో భాగంగా మహానాడు నిర్వహణ, సభా ఏర్పాట్లు, జన సమీకరణ, పార్లమెంటు పరిధిలోని నియోజకవర్గాల వారీగా నిర్వహించవలసిన సమీక్షల గురించి సమావేశంలో చర్చించారు. మహానాడును పెద్దఎత్తున నిర్వహించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లకు సూచించారు. తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు నరసింహయాదవ్, మాజీమంత్రి పనబాక.లక్ష్మి, మాజీశాసన సభ్యుడు తాళ్ళపాక. రమేష్‌రెడ్డి, కురుగొండ్ల.రామకృష్ణ, బొల్లినేని.వెంకటరామారావు, పాశం.సునీల్‌కుమార్, కంభం.విజయరామిరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జులు కోటంరెడ్డి. శ్రీనివాసులురెడ్డి, మాలేపాటి. సుబ్బానాయుడు, చేజర్ల.వెంకటేశ్వర్లురెడ్డి, జడ్.శివప్రసాద్, బొమ్మిరెడ్డి. రాఘవేంద్రరెడ్డి, చంచలబాబుయాదవ్, బి.సురేంద్ర, జెన్ని. రమణయ్య, డి.పెంచలరావు, ఎం.వెంకటేశ్వర్లు, తాళ్ళపాక.అనూరాధ, వేమిరెడ్డి.పట్టాభిరామిరెడ్డి, వేనాటి.సతీష్‌రెడ్డి, గుమ్మడిపూడి. దసరధాచారి, గుంటుపల్లి.నాగేశ్వరరావు, కుసుమకుమారిలు పాల్గొన్నారు.

చంద్రబాబుకు మతి భ్రమించింది

కోవూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఊహించని విధంగా చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చూసి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు పిచ్చి ముదిరి మతి భ్రమించిందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి దుయ్యబట్టారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని జమ్మిపాలెం మజారాలో గురువారం గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లనిచ్చిన మామకే వెన్నుపోటు పొడిచి దొడ్డిదారిన అధికార పీఠం కైవసం చేసుకున్న చంద్రబాబుకు ప్రజలు ఏకగ్రీవంగా 151 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శించే అర్హత లేదన్నారు.

ఉత్తుత్తి సర్వేలు కోట్లాది రూపాయలు వెచ్చించి తాను ఎంచుకున్న యూట్యూబ్ ఛానెళ్ల ద్వారా ప్రచారం చేసుకుంటే నమ్మే పరిస్థితుల్లో రాష్ట్ర ప్రజలు లేరనానరు. ఇప్పటికైనా ఆయన తమ పార్టీ పైనా తమ నాయకుడిపైనా , ఎమ్మెల్యేల పైనా ఇష్టమొచ్చిన రీతిలో మాట్లాడితే ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ప్రత్యక్ష ఎన్నికల్లో గెలవకుండా ఎమ్మెల్సీ ద్వారా మంత్రి అయిన లోకేష్‌కు అసలే తెలుగు రాదని, ఒట్టి పప్పు సుద్ధ అని పేర్కొన్నారు. కావలికి వచ్చి మా ప్రభుత్వం పైనా, మా ముఖ్యమంత్రి పైనా, మా ఎమ్మెల్యేల పైనా ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం పద్ధతి కాదన్నారు. గత ఎన్నికల్లో మంగళగిరిలో ప్రజలు ఛీకొట్టినా లోకేష్‌కు బుద్ధి రాలేదన్నారు. తండ్రి కొడుకులు ఇద్దరు హైదరాబాద్‌కు వెళ్లి ప్రశాంతంగా జీవనం గడపాలని హితవు చెప్పారు. చంద్రబాబు ఎన్ని కుయుక్తులు పన్నినా మరలా రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి పీఠం ఎక్కడం కాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల మానిఫెస్టోను సక్రమంగా అమలు చేయడమే కాకుండా ఇవ్వని హామీలను కూడా అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానిదే అనానరు. మధ్యలో ఎటువంటి దళారులు లేకుండా నేరుగా ప్రభుత్వ పథకాలు లబ్దిదారుల ఖాతాలో జమ అయ్యేలా ముఖ్యమంత్రి తీసుకున్న ఈ నిర్ణయం సర్వత్రా హర్షాతిరేఖాలు వ్యక్తం అవుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం వలన ఎన్నో విషయాలు తెలుసుకుంటున్నామన్నారు. ఈ సందర్భంగా ఊరి పొలిమేర నుంచి నాయకులు స్వాగతించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్

యూజర్ చార్జీల వసూళ్లు వేగవంతం చేయండి

నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త: నగరంలో ప్రతి ఇంటి నుంచి చెత్తను సేకరిస్తున్న నూతన వాహనాల రుణ బకాయిలు చెల్లింపులకు యూజర్ చార్జీల వసూళ్లు తప్పనిసరి అని, అన్ని డివిజనుల్లో పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని కమిషనర్ హరిత శానిటేషన్ విభాగం సిబ్బందిని ఆదేశించారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా క్లాప్ యూజర్ చార్జీల వసూళ్లపై ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని గురువారం తన కార్యాలయంలో కమిషనర్ నిర్వహించారు. సమీక్షలో భాగంగా శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్స్‌పెక్టర్ల పన్నుల లక్ష్యాలను అడిగి తెలుసుకుని, ఇప్పటివరకు వారు వసూలు చేసిన మొత్తాలపై అసంతృప్తి వ్యక్తం చేసిన కమిషనర్ విధుల పట్ల

నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వేటు తప్పదని హెచ్చరించారు. వర్షాకాలపు పారిశుధ్య సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని డివిజనుల్లో డ్రైను కాలువల పూడికతీత పనులు, దోమల నిర్మూలనకు నీరు నిల్వ ఉండకుండా తీసుకునే చర్యలతో పాటు ప్రతి రోజూ క్రమం తప్పకుండా ఫాగింగ్, స్ప్రే వంటి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ నెల 15వ తేది వరకు ప్రతిరోజు వసూలు చేసిన యూజర్ చార్జీలను నివేదిక రూపంలో తనకు అందించాలని కమిషనర్ సూచించారు. యూజర్ చార్జీల వసూళ్లలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన శానిటరీ ఇన్స్‌పెక్టర్ సురేంద్రనాథ్, సచివాలయం కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఉన్నతాధికారులను కమిషనర్ ఆదేశించారు. శానిటేషన్ కార్యదర్శులు ప్రతిరోజు తమకు కేటాయించిన ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పనులను వంద శాతం పూర్తి చేసేలా అధికారులు ప్రత్యక్షంగా పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అమరేంద్రనాథ్‌రెడ్డి, పశు వైద్యాధికారి డాక్టర్ మదన్ మోహన్, శానిటరీ సూపర్‌వైజర్లు, ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు.

ప్రశిక్షణతో నూతన ఒరవడికి శ్రీకారం

నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త డిగ్రీ విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ (ప్రశిక్షణ) పేరుతో నూతన ఒరవడికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్ పేర్కొన్నారు. జిల్లాలోని డిగ్రీ కాలేజీలలో ఇంటర్న్‌షిప్ ప్రవేశపెట్టే విధానంపై ఎంపిక చేసిన జిల్లాస్థాయి అధికారులతో ఆయన గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఎస్‌ఆర్‌శంకరన్‌హాల్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 14న లాంఛనంగా ఇంటర్న్‌షిప్ కార్యక్రమాన్ని ప్రారంభించనుందన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్క డిగ్రీ కాలేజీ విద్యార్థి తాను చదువుతున్న కోర్సులో భాగంగా ఖచ్చితంగా ఇంటర్న్‌షిప్ చేయాల్సి వుందన్నారు.
వివిధ రంగాలకు అనుగుణంగా విద్యార్థుల నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొనేందుకు ఈ ప్రక్రియ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

ఇంటర్న్‌షిప్‌లో భాగంగా ప్రతి విద్యార్థి చదువుతోపాటు ఏదో ఒక రంగంలో నిష్ణాతుడవుతున్న నేపథ్యంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడి నిరుద్యోగ సమస్య తగ్గుతుందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో లేని ఇటువంటి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి రాష్ట్రంలో ప్రవేశపెడుతున్నారన్నారు. జిల్లాలోని 49 డిగ్రీ కాలేజీలలో చదివే 9221 మంది విద్యార్థులను వారి చదివే సబ్జెక్ట్‌కు అనుగుణంగా ఇంటర్న్‌షిప్ చేసేందుకు పరిశ్రమలను గుర్తించాలన్న జేసీ ఈనెల 10లోగా ఆయా రంగాలను గుర్తించి విద్యార్థులు ఎంచుకొనేందుకు ఆప్షన్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో వుంచాలన్నారు. ఇంటర్న్‌షిప్ ప్రక్రియతో సిద్ధాంతపరమైన చదువుతోపాటు నైపుణ్యాలను అందిపుచ్చుకొనే అవకాశం విద్యార్థులకు కలుగుతుందన్న రోణంకి కూర్మనాథ్ అదే సమయంలో పరిశ్రమల వర్గాలకు మానవ సౌలభ్యం దొరుకుతుందన్నారు. ఈ సందర్భంగా జేసీ ఆయా రంగాలకు సంబంధించిన వివిధ శాఖల అధికారులకు ఇంటర్న్‌షిప్‌కు చెందిన బాధ్యతలను అప్పజెప్తూ ఉత్తర్వులు జారీచేశారు. కాగా ఈ సమావేశంలో నెల్లూరు నగర కమీషనర్ దామలచెరువు హరిత, విక్రమసింహపురి యూనివర్శిటీ రిజిస్ట్రార్ డాక్టర్ రామచంద్రారెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వినీల్‌కుమార్, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరక్టర్ కేవీసాంబశివారెడ్డి, డిఎంహెచ్‌ఓ డాక్టర్ పెంచలయ్య, పశుసంవర్ధకశాఖ జేడీ డాక్టర్ మహేశ్వరుడు, లీడ్‌బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్‌ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

సాయినాధునికి విశేష పూజలు

కలువాయి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త మండలకేంద్రమైన కలువాయిలో శ్రీషిర్డిసాయిబాబా మందిరం నందు గురువారం సాయినాదునికి విశేష పూజలు నిర్వహిం చా రు.ఇందులో భాగంగా స్వామి వారికి ప్రత్యేకా లం కరణ, పూజాకార్యక్రమాలు నిర్వహించారు.ప్రతి గురువారం సాయి భక్త బృందంఆధ్వర్యంలో బాబా మం దిరం నందు భక్తుల సహకారంతో అన్న ప్రసాద వితరణ నిర్వహించడం జరుగుతుంది. గురవారం మద్య హ్నం కలువాయికి చెందిన నటకుల హరికుటుంబసభ్యులు ఆద్వర్యంలో కార్య క్రమాని న్ని నిర్వ హించారు. ఆలయ నిర్వాహకులు చలమల యల్లారెడ్డి ఆద్వర యంలో ఈ కార్యక్రమాలు నిర్వహిం చా రు. సాయిభక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంభానికి రక్షణ కల్పించండి

నెల్లూరుటౌన్,సెప్టెంబరు 8 ప్రభాతవార్త ము క్కుపచ్చని చిన్నారులపై జరిగే అఘాయి త్యా లను అరికట్టాలని ,బాధిత బాలిక కుటుం భాన్ని అన్ని విధాల ఆదుకోవాలని వడ్డెర వృత్తి దారుల సంఘం రాష్ట్ర కన్వీనర్, న్యాయవాది గుంజి దయాకర్ డిమాండ్ చేశారు.జిల్లా కేంద్రమైన నెల్లూరులోని తన కార్యా లయం లో ఆయన మాట్లాడుతూ గుంటూరు టౌన్ మద్దిరాల కాలనీలో వడ్డెర కుటుంభానికి చెం దిన నాలుగేళ్ల చిన్నారిపై అగ్రకులా నికి చెంది న నక్క సు బ్బారావు అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డారనీ ఇది హేయమైన చర్య ,దుర్మార్గమైన ఘటన అని ఆయన తీవ్రంగా ఖండించారు.గుంటూరులో జరి గిన ఘటనను తాను ఇటీవల వెళ్లి ఆబాలిక కుటుంభాన్ని పరామర్శించి పూర్తి వివరాలు తెలుసుకున్నానని అన్నారు.సబంధింత పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి సిఐతో చర్చించి ఇలాంటి మానవ మృగాలను కఠిన శిక్షపడేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందన్నారు.బాధిత మైనర్ బాలికకు మెరుగైన వైద్యం అందించాలని,ప్రభుత్వం బాలిక కుటుంభానికి రూ.30లక్షలు ఆర్థిక సహాయం అందజేయాలని కోరారు.రాష్ట్రంఓల వరుపసగా వడ్డెర మహిళలపైన,పసిబిడ్డలు,వడ్డెర వృత్తిదారులపైన జరుగుతున్న దురా మ్మార్గాలను,దారుణాలను అరికట్టాలని ఎస్సీ ,ఎస్టీ అట్రాసిటీ చట్టం మాదిరిగా వడ్డెరలకు కూడా ఒక ప్రత్యేక రక్షణ చట్టం తీసుకుని వచ్చి పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ,రాష్ట్రంలో జగన్‌మోహాన్‌రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇలాంటి దారుణాలు రోజు రోజుకు విచ్చలవిడిగా పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సత్వర చర్యలు తీసుకుని బాలికలు,మహిళలపై అఘాయిత్యాలు నిరోధించేందుకు కఠినతరమైన చట్టాలను తీసుకువచ్చి కఠితరం చేయాలని ఆయన కోరారు.

సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం

విడవలూరు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త విడవలూరు మండలం వావిళ్ళ గ్రామ పంచాయితీ లోని సచివాలయంలో ఎంపిడిఒ సుబ్రమణ్యం సమీక్షించారు. 15 వ తేది గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రభుత్వ అధికారులు,ప్రజాప్రతినిధులు పాల్గొంటారని ఆయన తెలిపారు. గ్రామంలో ఉన్న సమస్యలు అడిగి తెలుసుకొని సచివాలయ సిబ్బం దికి,వాలింటర్లకు తగు సూచనలు ఇచ్చారు.వావిళ్ల గ్రామ పంచాయితీ కార్యదర్శి కిష్ణయ్య, విడవలూరు మండల వైసిపి మండల పార్టీ కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, గౌరవాధ్యక్షులు నవీన్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యురాలు తాతారమ, స్థానిక నాయకులు తాతా ప్రభాకర్, పెనుబోలు ప్రసాద్‌రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిదులు సిబ్బంది పాల్గొన్నారు.

సూరాయపాళెం గ్రామస్తులు అప్రమత్తంగా ఉండండి

పొదలకూరు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త సోమశిల రిజర్వాయర్ నుండి నీటిని వదులుతున్న కారణంగా పెన్నానదిపరివాహాక ప్రాంతమైన సూరాయపాళెం గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పొదలకూరు రెవిన్యూఅధికారులు ఆగ్రామంలో గురువారం దండోరా వేయించి ప్రజల్ని అప్రమత్తం చేశారు.రాయలసీమ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలకు సోమశిల జలాశయానికి భారీగా వరదనీరు చేరుతుండడంతో జలాశయం నుండి నీరు విడులౌతున్న కారణంగా పరివాహాక ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

హెడ్‌కానిస్టేబుల్ మృతికి నివాళులర్పించిన సిఐ,ఎస్ఐ

సంగం సెప్టెంబర్ 8 ప్రభాతవార్త సిఎం రాక కోసం హెలిప్యాడ్ వద్ద విధులు నిర్వహిస్తు పడిపోగా చికిత్స పొందుతు మృతి చెందిన హెడ్‌కానిస్టేబుల్ చెంచయ్య మృతికి సిఐ కోటేశ్వరరావు,ఎస్ఐ నాగార్జునరెడ్డి,సిబ్బంది నివాళుర్పించారు. కావలిలోని ఆయన అంత్య క్రియలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిఐ,ఎస్ఐ లు చెంచయ్య పార్థిదేహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు.ఆయన కుటుంబసభ్యులకు తమ ప్రగాఢసానుభూతిని తెలిపారు.

పెద్దపవని గురుకుల పాఠశాలలో వైద్య పరీక్షలు

లింగసముద్రం, సెప్టెంబరు 7, ప్రభాతవార్త మండలంలోని పెద్దపవని గ్రామంలో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బాలికల పాఠశాలలో లింగసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి బుధవారం వైద్య పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ రమేష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది పాఠశాలలో ఉన్న 673 మంది విద్యార్థినీలకు వైద్యపరీక్షలు నిర్వహించారు. పలువురు విద్యార్థినుల జ్వరం, జలుబు, దగ్గు, బాడీ పెయిన్‌తో బాధపడుతున్న వారికి తగిన చికిత్సలు చేసినట్లు వైద్యాధికారి రమేష్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన వ్యక్తిగత శుభ్రత తప్పనిసరిగా పాటించాలని, వర్షాకాలం మొదలైనందున సీజనల్ వ్యాధులుప్రబలే ప్రమాదం ఉందని, పాఠశాలలో విద్యార్థినులు డార్మిటర్, భోజన శాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రిన్సిపాల్ పద్మావతి సూచనలు చేశారు. విద్యార్థినులు ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లు వైద్యాధికారి డాక్టర్ రమేష్ తెలిపారు. ఆయన వెంట కమ్యూనిటీ ఆఫీసర్లు జి.శ్రీనివాసులు, అంకమ్మ, కృష్ణవేణి, శ్యామ్, ఖాదర్‌వలి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహారాన్ని అందించాలన్నదే ప్రభుత్వ ధ్యేయం

కావలి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త నాణ్యమైన ఆహారాన్ని అందించి ప్రజలు ఆరోగ్యవంతంగా వుండాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని ఫుడ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ సి.హెచ్.విజయప్రతాప్‌రెడ్డి తెలిపారు. కావలి మద్దూరుపాడులో వ్యవసాయ మార్కెటింగ్ యార్డులోని ఎంఎల్ఎస్ పాయింట్‌ని గురువారం ఆయన తనిఖీ చేశారు. అలాగే పక్కనే వున్న రైస్ మిల్లులోని ఓల్ట్ ఫ్రైడ్ రైస్‌ని పరిశీలించారు. సరుకుల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నెల్లూరు జిల్లాలో ఎఫ్‌సిఐ గోడౌన్లు, మార్కెటింగ్ యార్డులను తనిఖీ చేయడం జరిగిందన్నారు. అలాగే గురుకుల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థిని, విద్యార్థుల భోజన నాణ్యతను కూడా పరిశీలించామన్నారు. ఆయన వెంట కావలి ఆర్డీవో శీనానాయక్, సిఎస్‌డిటి వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటి పన్ను చెల్లించండి

వలేటివారిపాలెం సెప్టెంబరు 8, ప్రభాతవార్త, సచివాలయ వ్యవస్థను సద్వినియోగం చేసుకోవాలని వలేటివారిపాలెం పంచాయతీ కార్యదర్శి స్వాతి ప్రజలకు సూచించారు.అదునాతనమైన భవన వసతి, వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బందితో సుమారు 500 రకాలకి పైగా ప్రభుత్వ సేవాకార్యక్రమాలును అందించడానికి సచివాలయ వ్యవస్థ ద్వారా తాము నిత్యం అందుబాటులో ఉన్నట్లు ఆమె తెలిపారు. బుధవారం ఆమె ప్రభాత వార్తతో మాట్లాడుతూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను డిజిటల్ వ్యవస్థ ద్వారా ప్రభుత్వానికి ప్రజలకు తాము సమన్వయకర్తలుగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు.విద్యుత్ బిల్లులచెల్లింపు, రైల్వే టికెట్స్ బుకింగ్ తోపాటు విద్యవైద్య,భూసమస్యలుతోపాటు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు సచివాలయాలలో అందుబాటులో ఉన్నట్లు స్వాతి తెలిపారు.అదేవిధంగా సకాలంలో ఇంటిపన్ను, విద్యుత్‌పన్నులు సకాలంలో చెల్లించాలని, విద్యుత్ వినియోగంలో వృధాను అరికట్టాలని కోరారు.అదేవిధంగా బస్టాండు ఆవరణలో రోడ్డుకి ఇరు వైపుల అనధికార ఆక్రమణలను ప్రోత్సహించకూడదన్నారు. వీటిపై త్వరలో తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రత్నకుమారితోపాటు పలువురు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

పోలినేనిచెరువులో గడపగడప

వలేటివారిపాలెం సెప్టెంబరు 8, ప్రభాతవార్త, మండలంలోని పోలినేనిచెరువు గ్రామంలో ఈ నెల 10 మరియు 12 తేదీలలో గడపగడపకు వైసీపీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రఫీక్ అహ్మద్ తెలిపారు. కందుకూరు శాసనసభ్యులు మహీధర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొనే ఈ సమావేశంలో అధికారులు పూర్తిసమాచారంతో హాజరుకావాలని ఆయన సూచించారు.

గిరిజనుల ఆకలి తీర్చిన సంయుక్త సేవా సంస్థ

కావలి రూరల్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త కావలి రూరల్ మండలం చెంచుగానిపాళెం గిరిజనులకు సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం భోజన ప్యాకెట్లు పంపిణీ చేశారు. కావలి పట్టణ ఉపాధ్యాయులు సారెళ్ళ సంపత్ పుట్టిన రోజు సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. దాత సారెళ్ళ సంపత్, వారి కుమారులు సరోష్, సరోన్‌లు పాల్గొని గిరిజనులకు భోజన ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ ఎటువంటి ఆడంబరాలకు పోకుండా నిరుపేద గిరిజనుల ఆకలి తీర్చిన సారెళ్ల సంపత్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

సత్యవోలు అభివృద్ధిపై చర్చకు తాముసిద్ధం.. మీరు సిద్ధమా

కొండాపురం,సెప్టంబర్8, ప్రభాతవార్త: కొండాపురం మండలం సత్యవోలు పంచాయతీలో జరిగిన అభివృద్ధిపై తాము చర్చకు సిద్ధంగా వున్నామని మీరు కూడా సిద్ధమాఅని సత్యవోలు సర్పంచ్ పరుచూరి.మాల్యాద్రి సవాల్ విసిరా రు.గురువారం ఆయన విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల కాలంలో టి.డి.పి నాయకుడు గద్దే.రామకృష్ణ అనేవ్యక్తి పంచాయతీ అభివృద్ధిపై దృష్టి పెటాటలని అనడం హాస్యాస్పదంగా వుందన్నారు.కారణం తాను రెండుసార్లు సర్పంచ్‌గా పనిచేసినానన్నారు.2001నుండి2006వరకు పనిచేసిన కాలంలో పంచాయతీలోని మూడు గ్రామాలలో ఎంత అభివృద్ధి జరిగిందో చూడాలన్నారు.ఆతరువాత కాలంలో టి.డి.పికి సంబందించిన సభ్యులే సర్పంచ్‌గా ఉన్నారని వారు హయాంలో జరిగిన అభివృద్ధి చూపించాలని ప్రశ్నించారు.తాను రెండవసారి సర్పంచ్ అయినాఈరెండేళ్ళలో నూతన సచివాలయ భవనం రైతుబరోసా కేంద్రం,హెల్త్ సెంటర్‌తోపాటు,సి.సి,రోడ్లు,లింక్‌రోడ్లు ఏర్పాటు చేశానన్నారు.మీరు సర్పంచ్‌గా వున్న సమయంలో చేసిన ఒక్క అభివృద్ధి పనినైనా చూపించగలరా అని సవాల్‌విసిరారు.గ్రామంలో చిన్న,చిన్నగొడవలు జరుగుతున్నాయంటే దానికరామకృష్ణే కారణమన్నా రు.గతంలో ఎన్నడూ పంచాయతీలో గొడవలు లేవన్నారు.కొంతమంది పోకిరివాళ్ళను వెం టపెట్టుకొని గొడవలకు ఉసికొల్పింది మీరుకాదా అన్నారు.వై.సి.పి కార్యకర్తలను గూండాలని సంబోదించడం సిగ్గుచేటన్నారు.తమ అభివృద్ధిని చూసి ఓర్వలేక ఇలాంటి ప్రకటనలు చేయడం సరికాదన్నారు.ఇకనైనా పంచాయతి అభివృద్ధికి సహకరించాలని ఆయన హితవు పలికారు.

క్రిష్ణారెడ్డిపాళెం సర్పంచి కుటుంబాన్ని ఓదార్చిన మేకపాటి

కలిగిరి,సెప్టెంబరు 8, ప్రభాతవార్త, క్రిష్ణారెడ్డిపాళెం సర్పంచి నలతాటి మహాలక్ష్మమ్మ బర్త నలతాటి క్రిష్ణయ్య అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు.విషయం తెలుసుకున్న ఉదయగిరి శాసన సబ్యులు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, ఉదయగిరి ప్రచార కార్యదర్శి శాంతికుమారి మండల వైసిపి నాయకులతో కలిసి క్రిష్ణారెడ్డి పాలెం చేరుకున్నారు.కలతాటి కుటుంబాన్ని కలిసి మృతికిగల కారణాలు అడిగితెలుసు కున్నా రు.ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ కలిగిరి మండలంలో వైసిపికి భలమైన క్యాడర్ ఇక్కడ ఉందన్నారు. నలతాటి కుటుంబానికి ఈగ్రామానికి ఎప్పుడూ అండగా ఉంటామని యంఎల్ఏ తెలిపారు. అదేవిదంగా మండలంలోని పెద్దపాడుకు చెందిన వైసిపి నేత బొల్లినేని వెంకట సత్యం తల్లిగారు మృతిచెందారు. వీరికుటుంబాన్ని యంయల్ఏ గ్రామానికి వెళ్లి ఓదార్చారు. ఈక్రమంలో రాష్ట్రపోలీస్‌హౌసింగ్ కార్పోరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి క్రిష్ణారెడ్డిపాళెంలోని నలతాటి మహాలక్ష్మమ్మకుటుంబాన్ని గురువారం పరామర్శించారు.మహాలక్ష్మమ్మ బర్త క్రిష్ణయ్య చిత్రపటానికి పూలమాలవేసి అంజలిఘటించారు. ఈసందర్భంగా చిరంజీవిరెడ్డి మాట్లాడుతూ పార్టీ ఎప్పుడూ మీకుటుంబానికి అండగా ఉంటుందని బరోసా ఇచ్చారు.

మండల కన్వీనర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

బిట్రగుంట, సెప్టెంబరు 8 ప్రభాతవార్త బోగోలు మండల వైసిపి కన్వీనర్, నాగులవరం సొసైటీ పర్సన్ ఇన్‌చార్జ్ మద్దిబోయిన వీరరఘుకు గురువారం జన్మదిన శుభాకాంక్షల్ని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలియజేశారు. ఆయన జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే పాల్గొని కేక్ కట్ చేసి నాయకులకు, కార్యకర్తలకు పంపిణీ చేశారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు కూడా వీరరఘుకు శుభాకాంక్షలు తెలిపారు.

మహిళలకు భద్రత కల్పించటంలో వైకాపా ప్రభుత్వం విఫలం

నెలూ ్లరు,సెప్టెంబరు8 ప్రభాతవార్త-విద్య రాష్ట్రంలో మహిళలకు భద్రత కలిపించటంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పూర్తిగా విఫలం చెందారని జనసేన జిల్లాప్రధాన కార్యదర్శి గునుగుల కిషోర్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని స్థానిక జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంతో పాటూ జిల్లాలో మహిళలపై అత్యాచారాలు, అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయన్నారు. మహిలలు బయటకి రావాలంటేనే బయపడాల్సిన పరిస్థితి వస్తుందని ఆవేదన వ్యక్తంచేశారు. నగరానికి కతవేటు దూరంల మహిళపై యాసిడ్ దాడి ఘటన కలసివేసిందని, దీనిని నివారించి నిందితులను పట్టుకోవాల్సిన ప్రభుత్వం మీన మేషాలు లెకి ్కస్తుందన్నారు. స్వాయానా అధికార వైకాపా పార్టీ నాయకులే నిందితులను కాపాడుతునట్లు వార్తలువస్తున్న తరుణంలో ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. అనంతరం జనసేన కృష్ణా-పెన్నా జిల్లా మహిళా కన్వీనర్ కోలా విజయలక్ష్మి, జిల్లా కార్యదర్శిషేక్ ఆలియా లు మాట్లాడుతు జిల్లాలోని వెంకటాచలంలో గిరిజన బాలి కపై జరిగిన యాసిడ్‌దాడి మరువకముందే వెంకటగిరిలో పనికోసం వచ్చిన మైనర్ బాలిను రియల్ ఎస్టేట్ వ్యాపారి అత్యాచారం చేసి గర్భవతిని చేసినన ఘనట రాష్ట్రాన్ని నివ్వెరబోయేలా చేసిందన్నారు. ఆయా కేసులను సుమోటోగా స్వీకరించి బాదితులను న్యాయం జరిగేలా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోకపోతే తమ పార్టీ జిల్లాఅధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి ఆధ్వర్యంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో వీరమహిళా నగరకార్యదర్శులు మాదురి, రిహానా, ఉమా , కస్తూరి, నాయుకలు ప్రశాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గంగమిట్టలో టిడిపి సభ్యత్వ నమోదు

వింజమూరు,సెప్టెంబర్8,ప్రభాతవార్త: తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదు జోరుగా సాగుతోంది. జిల్లా టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గురువారం సభ్యత్వ నమోదు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఉద యగిరి మార్కెట్‌కమిటీ మాజీ చైర్మెన్ దంతులూరి వెంకటేశ్వరరావ్, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, తెలుగుయువత మాజీ జిల్లా నాయకులు గణపం సుదర్శన్‌రెడ్డిలు హాజరై ఇంటిటికి తిరిగి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సభ్యత్వ నమోదు వలన పార్టీ అండగా ఉంటుందని, రానున్న ఎన్నికల్లో టిడిపి విజయానికి కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, నాయకులు కొండపల్లి వెంకటేశ్వర్లు నాయుడు, చెరుకూరు వెంకటేశ్వర్లు నాయుడు, మంచాల శ్రీనివాసులునాయుడు, ఆరికొండ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిని కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నాయకులు

వింజమూరు,సెప్టెంబర్8,ప్రభాతవార్త: వింజమూరు బిసికాలనీలో నివాసముంటున్న షేక్ ఖాజా హుసేన్, రెహనాల కుమార్తె షేక్ సాజిదా బుధవారం తరగతి గదిలోనే హఠాన్మరణం చెందడంతో విషయం తెలుసుకున్న తెలుగుదేశంపార్టీ నాయకులు గురువారం సాజిదా మృతదేహాన్ని సందర్శించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మండల పార్టీ కన్వీనర్ గూడానరసారెడ్డి , కొండపల్లి వెంకటేశ్వర్లు, రమణారెడ్డి, ఇతర నేతలు కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఓటరు కార్డుకు ఆధార్ లింకు చేయండి

వలేటివారిపాలెం సెప్టెంబరు 8, ప్రభాతవార్త, ప్రతి ఓటరు తమ ఓటు కార్డుకు ఆదార్‌కార్డు లింకు చేయాలని స్థానిక తహసిల్దార్ కె.వి.బి.టి సుందరమ్మ ప్రజలకు విజ్ఞప్తిచేశారు. బుధవారం ఆమె ప్రభాతవార్తతో మాట్లాడుతూ ఇందుకోసం ఆయా గ్రామాల్లోని బిఎల్‌వోలను సంప్రదించాలని సూచించారు.అవగాహన కల్గిన వ్యక్తులు ఆన్‌లైన్ స్వచ్ఛందంగానైనా లింకు చేసుకోవచ్చని తెలిపారు.అదేవిధంగా గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా ఎమ్మెల్యే ఎం.మహీధర్‌రెడ్డి సమక్షంలో ప్రజల ఉంచివచ్చిన రెవిన్యూసమస్యలను పరిష్కరిస్నున్నట్లు తెలిపారు. మండలంలోని పోలినేనిపాలెం, కలవళ్ల, కొండసముద్రం, శాఖవరం, శింగమనేనిపల్లె , కొండారెడ్డిపాలెం, శామీరపాలెం, ఉప్పలపాడు తదితర గ్రామాల్లో రెండో విడత జగనన్న శాశ్వత భూహక్కు,భూరక్ష పధకం మరియు స్వామిత్వలో భాగంగా భూసర్వేకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. .డ్రోన్ కెమెరాల ద్వారా అత్యాధునిక టెక్నాలజీని వినియోగించి భూముల సర్వేచేయిస్తున్నామన్నారు. ఈ చర్యల రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని తహసిల్దార్ సుందరమ్మ చెప్పారు. ఈ సందర్భంగా కుంచాల నరసయ్య, సర్వేయర శ్రీలక్ష్మి తదితరులు ఉన్నారు.

జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ

వలేటివారిపాలెం సెప్టెంబరు 8, ప్రభాతవార్త, విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం అవిరళ కృషిచేసు ్తందని స్కూలు కమిటి చైర్మన్ ఇంద్రకంటి సాల్మన్ అన్నారు. బుధవారం మండలంలోని గాంధినగర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు.ప్ర ధానోపాధ్యాయిని బి.ఉమాదేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 37మంది విద్యార్థినీ విద్యార్థులకు బూట్లు, సాక్స్ అంద చేశారు. ఇదివరకే యూనిఫారం,బ్యాగ్,బుక్స్,బెల్ట్,షూస్ తదితర వస్తువులును అందచేసినట్లు ఉమాదేవి తెలి పారు.ఈ సందర్భంగా సాల్మన్ మాట్లాడుతూ పాఠశాలకు ప్రహరి నిర్మించాలన్నారు. శిధిలావస్థలోఉన్న అద నపు గది భవనంను తొలగించి మరొక భవనంను నిర్మిం చాలన్నారు. అలాగే ఈ పాఠశాలలో పనిచేసు ్తన్న డేవిడ్ అనే ఉపాధ్యాయుడు మృతిచెందారన్నారు. ఆయన స్థానంలో మరొక ఉపాధ్యాయుడిని నియ మించాలని అధికారులుకు విజ్ఞప్తిచేశారు.ఈకార్యక్రమంలో కుకింగ్ ఏజన్సీ మాణిక్యమ్మతోపాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రారంభించిన పనులును త్వరితగతిన పూర్తి చేయండి

వలేటివారిపాలెం సెప్టెంబరు 8, ప్రభాతవార్త, ఉపాధి హామీపధకం కింద ప్రారంభించిన పనులును త్వరితగతిన పూర్తిచేయాలని ద్వామా ఏపీడీ బాబూరావు ఉపాధి హామీపధకం సిబ్బందికి సూచించారు. బుధవారం ఏపీవో షమీర్‌బాషా అధ్యక్షతన సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ప్రారంభించి ఇంకా కొనసాగుతున్న పనులును పూర్తిచేసి కొత్తపనులు నిర్వహణకు అవకాశం కల్పించాలని సూచించారు.20పనులకు పైగా నిర్వహణలో ఉంటే కొత్త పనుల ప్రారంభానికి సాంకేతిక అడ్డంకులు ఎదురవుతాయని వివరించారు.కావున ప్రతి ఒక్కరూ విధి నిర్వహణలో ఈ విషయం గమనించి నడుచు కోవాలని సూచించారు.కూలీలుకు బ్యాంక్ అకౌంట్లులో నగదు జమకాకపోవడంలో ఎదురయ్యే ఇబ్బందులను సత్వరం పరిష్కరించాలని సూచించారు. ఇందుకు అవసరమైన ఈ కేవైసీ అప్‌డేట్ చేయాలని సూచించారు. వర్షాల సమస్యలేని ప్రాంతాలలో కూలీలకు పనులు కల్పించాలని ఏపీవో బాషాకి సూచించారు. హార్టీకల్చర్‌సాగుకు ఆర్థిక సహాయం: చిన్నసన్న కారు రైతులుకు నిమ్మ,జామ, మామిడి, బత్తాయి తదితర పండ్ల తోటల పెంపకానికి ప్రభుత్వం ఉచితంగా ఆర్థిక సహాయం చేస్తుందన్నారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీడీ బాబూరావు రైతులుకు సూచించారు. ఇందుకోసం అర్హత, ఆసక్తి గల రైతులు తమ పట్టాదార్‌పాస్ పుస్తకం, ఆదార్‌కార్డు,రేషన్‌కార్డు తదితర ధృవపత్రాలతో తమ సిబ్బందిని సంప్రదించాలన్నారు. ప్రారంభం నుంచి మూడేళ్లపాటు పండ్లతోటల పెంపకానికి అయ్యే ఖర్చునంతటిని ప్రభుత్వమే భరిస్తుందని బాబూరావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈసీ వంశీకృష్ణ,టీఏలు చింతా ప్రసాద్,మాలకొండయ్య, మల్లికార్జున,అషోక్‌తోపాటు ఆయా గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్సు పాల్గొన్నారు.

కార్పొరేషన్‌లో ముగ్గురికి కారుణ్య నియామకాలు

నెల్లూరు కార్పొరేషన్, సెప్టెంబరు 8, ప్రభాతవార్త: నెల్లూరు నగరపాలక సంస్థలో విధులు నిర్వర్తిస్తూ మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు జీవన భద్రత కల్పించే దిశగా కమిషనర్ హరిత గురువారం కారుణ్య నియామకాలను చేపట్టారు. పబ్లిక్ హెల్త్ విభాగం విధుల్లో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులైన చిట్టేటి సోనీ, మానికల వనజ, యాకసిరి ప్రసాద్‌లకు కమిషనర్ కారుణ్య నియామక ఉత్తర్వులను అందించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ అమరేంద్రనాథ్‌రెడ్డి, సూపరింటెండెంట్ సులోచనలు పాల్గొన్నారు.

వాలింటర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

ఉదయగిరి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త ఉదయగిరి మండలంలో గ్రామ వాలింట రీలు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరి గింది. మూడు ఖాళీలకు గాను రెండు ఖా ళీలకు మాత్రమే ధరఖాస్తు చేసుకోన్నట్లు ఎంపిడిఒ హైజాక్ తెలిపారు. రెండు ఖాళీ లకు 6 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసు కున్నట్లు తెలిపారు. ఇంటర్వ్యూకి 5 మంది హాజరు అయ్యారు. ఎంపిడిఒ హైజాక్ సమక్షంలో ఇంటర్వ్యూ నిర్వహించారు. పూర్తి వివరాలు త్వరలో తెలియజేస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో ఇఒపిఆర్‌డి మల్లికార్జున, మండల కో ఆర్డినేటర్ ఇమ్రాన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపిడిఒ కార్యాలయం వద్ద టిడిపి నేతల నిరసన

బుచ్చి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఒ కార్యాలయం వద్ద టిడిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండలపార్టీ అధ్యక్షులు ఎంవి శేషయ్య, జిల్లా రైతు సంఘం అధ్యక్షు లునెల్లూరు ప్రభాకర్‌రెడ్డి, టిడిపి జిల్లా బిసి సంఘం కార్యదర్శి బత్తల హరికృష్ణా, కావలి వెంకటేశ్వర్లు , వింజం రామానాయుడు మాట్లాడుతు వైసిపి ప్రభుత్వం టిడిపి సర్పంచ్‌లను వివక్షతతో చూస్తుందని ఆరోపించారు. పంచాయితీ నిదులు సైతం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటే పంచాయితీలు ఏలా అభివృద్ధి చేయాలని వారు ప్రశ్నించారు. పంచాయితీలలో సమస్యలు పేరుకొని పోయి వున్నాయని, సిబ్బందికి కనీసం జీతాలు కూడా ఇవ్వలేని పరిస్దితులలో ఉన్నారని వారు తెలిపారు. ప్రభుత్వం స్పందించి పంచాయితీలకు నిధులు ఇవ్వకుంటే ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. సర్పంచ్‌లో సోము నిర్మల, కందికట్టు పెంచల య్య, ఈగ సద్దయ్య, రజి నికాంత్, టౌన్ అధ్యక్షులు తాళ్ల నరసింహస్వామి, సోము కృష్ణారెడ్డి, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

బోగోలులో కొనసాగుతున్న గడపగడపకు మన ప్రభుత్వం

బిట్రగుంట, సెప్టెంబరు 8 ప్రభాతవార్త బోగోలు మండలంలోని బోగోలు మేజర్ పం చాయతీలో గడపగడపకు మన ప్రభుత్వ కార్య క్రమం గురువారం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఆరాతీశారు. సచివాలయాలలో స్పందన కార్య క్రమాన్ని ప్రతి రోజు నిర్వహించాలని, ప్రజలకు అందుబాటులో వుండి సచివాలయ సిబ్బంది పనిచేసి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఆ యన ఆకాంక్షించారు. ఆయన వెంట తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఇన్‌చార్జ్ ఎంపిడివో గోవిందరావు, ఎంపిపి మేకల సుజాత, జెడ్పీటీసీ మద్దిబోయిన కీర్తన, మండల పార్టీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు పాఠశాలలు ఎంపిక

బిట్రగుంట, సెప్టెంబరు 8 ప్రభాతవార్త బోగోలు మండలంలో 3,4,5 తరగతులలో విద్యనభ్యసిస్తున్న విద్యా ర్థులకు అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపర్చేందుకు మండలంలోని అలిచెర్లబంగారుపాళెం ప్రాథమికోన్నత పాఠశాల, ఎబికండ్రిక, తాటిచెట్లపాళెం ప్రాథమిక పాఠశాలల్ని ఎంపిక చేయడం జరిగిందని మండల విద్యా శాఖాధికారి జయంతిబాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన ఈ పాఠశాలలో ప్రథమ అనే స్వచ్ఛం ద సేవా సంస్థ సహకారాన్ని అందిస్తుందన్నారు. అలిచెర్లబంగారుపాళెం, తాటిచెట్లపాళెం ప్రాథమిక పాఠ శాలలో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని గురువారం ప్రథమ స్వచ్ఛంద సంస్థ రాష్ట్ర పరిశీలకులు యల్లయ్య, జిల్లా అకడమిక్ అధికారిణి సుజాత, తదితరులు పరిశీలించారు.

పేద విద్యార్థికి బ్రాహ్మణ సంఘం చేయూత

కావలి రూరల్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త అత్యు త్తమ మార్కులతో ఉన్నత చదువులు చదువుకో వా లనే లక్ష్యంతో వున్న ఆర్థికంగా వెనుకబడిన జూని యర్ ఇంటర్ ఎంపిసి చదు వు తున్న నిరుపేద విద్యార్థి మనోబి .రామ్‌కు కావలి బ్రాహ్మణ మ హాసంఘం చేయుతనిచ్చింది. బెంగుళూరుకు చెం దిన విప్ప గుంట సునీల్ 4వేలరూపా య లు ఆ ర్థిక సహాయం చేశారు. ఈ ఆర్థిక సాయాన్ని శ్రావ ణి ఐక్లీనిక్ బాధ్యులు, విశ్రాంత ఏరి యా వైద్యశాల మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వి.వి.సుబ్బా రావు చేతుల మీదుగా అందజేశారు. ఈ సంద ర్భంగా దాతకు బ్రాహ్మణ సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. కావలి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు పి.వి.ఎస్.ప్రసాద్, కోశాధికారి టి.వి.యం.యన్.ప్రకాష్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

గిరిజనులకు అన్నదానం చేసిన హ్యాపీ సేవా సంస్థ

కావలి రూరల్, సెప్టెంబరు 8 ప్రభా తవార్త అంతర్జాతీయ అక్షరాస్యతా ది నోత్సవాన్ని పురస్కరించుకొని గురు వారం హ్యాపీ సేవా సంస్థ ఆధ్వర్యంలో కావలి బుడమగుంటలోని నిరుపేద గిరిజనులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సేవా సంస్థ అధ్యక్షులు స య్యద్ ఘనీబాషా మాట్లాడుతూ పిల్ల లు బడికి, పెద్దలు పనికి అనే నినా దంతో మనమందరం ముందుకు వెళ్లాలన్నారు. బాలకార్మికులుగా వుండకూడదన్నారు. తమ పిల్లలను పాఠశాలలకు పంపించాలని కోరారు. నేటి బాలలే రేపటి పౌరులన్నారు. అక్షరాస్యత చాలా అవసర మన్నారు. ఈ కార్యక్రమంలో హ్యాపీ సేవా సంస్థ ఉపాధ్యక్షులు దేవరకొండ విజయ్, కార్యదర్శి అంచిపాక హజరత్తయ్య, అనిల్, సయ్యద్, నౌషాద్ తదితరులు పాల్గొన్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానానికి ఎమ్మెల్సీ మాధవ్ విరాళం

కందుకూరు, సెప్టెంబర్8, ప్రభాతవార్త ప్రకాశం జిల్లా శాసనమండలి సభ్యులు తూమాటి మాధవరావు తిరుమల తిరుపతి దేవస్థానానికి 10లక్షల విరాళాన్ని అందిం చా రు. బుధవారం ఆయన కుటుంబసభ్యులతో తిరుమలకు వెళ్లి శ్రీవారి దర్శనం చేసుకు న్నారు. అనంతరం అధికారులను కలిసి 10 లక్షల రూపాయల విరాళాన్ని అందించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాధవమా ట్లా డుతూ తాను కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి భక్తుడినని, రాజకీయ నాయకుడు కాకుండా స్వామి వారి సేవకోసం ఈ విరాళాన్ని అందజేసినట్లు చెప్పారు. అలాగే తనకు శాసనమండలి సభ్యులుగా అవకాశం ఇచ్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

కార్డియాలజిస్టునై పేదలకు సేవలు అందిస్తా

నెల్లూరు, సెప్టెంబరు8 ప్రభాతవార్త-విద్య తాను కార్డియాలజిస్టునై పేదలకు ఉచితంగా వైద్యసేవలను అందిస్తానని నీట్-2022 ఫలితాల్లో 122వ ర్యాంకు సాదించిన నగరంలోని బాలాజీనగర్ కు చెందిన వి.తన్వూహ పేర్కొన్నారు. గురువారం ఆమె ప్రభాతవార్తతో మాట్లాడుతు తల్లిదం డులైన ఆంజనేయులు, పద్మావతిల ప్రోత్సాహంతో తాను నారాయణ మె డికల్ అకాడమీలో చేరటం జరిగిందన్నారు. ఉత్తమమైన శిక్షణను ఇక్కడ ఇవ్వడంద్వారా తాను ఇంతటి ఉన్నత పలితాలు సాధించటం జరిగిందని ఆమె హర్షం వ్యక్తంచేసింది. కష్టపడి మెడిసిన్ పూర్తిచేసి కార్డియాలజిస్ట్‌గా అవ్వాలన్నదే తమ స్వప్నమని తెలిపారు. ఉత్తమ ర్యాంకుల సాధనకోసం తమను ప్రోత్సహించిన నారాయణ అధ్యాపక బృందానికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

నేనున్నానంటూ అండగా నిలవాలి

వరికుంటపాడు, సెప్టంబర్8, ప్రభాతవార్తః నకెవరున్నారంటూ ఆత్మహత్య చేసుకునేవారికి నేనున్నానంటూ అం డగా నిలవాలని అలాగే మాటలే మందుగా నిలుసుందని వురువూరు సచివాలయ మహిళా సంరక్షణా కార్య దర్శి కైరూన్‌బీ మరియు ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి అన్నారు. గురువారం ప్రపంచ ఆత్మహత్యా నివారణాదినోత్సవం సందర్భంగా విరువూరు ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా కైరూన్‌బీ మాట్లాడుతూ కుటుంబసభ్యుల బలమే ఆత్మహత్యచేసుకునేవారికి ప్రధాన విరుగుడని కిబట్టి కుటుంబ సభ్యులు అండగా నిలవాలన్నారు. నేటి కాలంలో టెలిఫోన్ అనేది అతిపెద్ద మారణాయుధంగా మారిందని దీని వాడకాన్ని తగ్గిం చాల న్నారు. విద్యార్థులకు జీవతంయొక్క విలువను తెలుపుతూ క్షణికివే శంలో జీవితాన్ని అంతం చేసుకోవడం కాదని సమస్య వచ్చినపుడు దానిని అదికమించేలా ఆత్మస్థైర్యాన్ని పెంచుకోవాలన్నారు. వెల్ఫేర సిస్టెంటు మల్లికార్జున, ఉపాధ్యాయులు శేషాద్రి, హజరత్, మాల్యాద్రి, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఎం.పి.డి.ఒ కార్యాలయంలో విద్యుత్ షార్టుషర్క్యూట్

వరికుంటపాడు, సెప్టంబర్8, ప్రభాతవార్తః వరికుంట పాడు ఎం.పి.డి.ఒ కార్యాలయంలో గురువారం వి ద్యుత్ షాట్‌షర్క్యూట్‌తో షుమారు లక్షరూపాయలకు పైగా ఆస్తి నష్టం జరిగింది. కార్యాలయంలో వున్న 5 కంప్యూటర్లు, 3ఫ్యాన్లు, ఒక నెట్‌వర్కురూటర్ కాలి పో యినట్లు ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు తెలి పాడు . అలాగే తహసిల్ దార్ కార్యాలయ సమీపంలో వున్న ట్రాన్స్‌ఫార్మర్ పేలి పెద్దలైను వైరుతో సహా దగ్ధమైంది. అక్కడ జనసంచారం లేకపోవడంతో పె నుప్రమాదం తప్పినట్లయింది.

కొండబిట్రగుంట ఆలయ మాజీకమిటీ చైర్మన్‌ని పరామర్శించిన ఎం.ఎల్.ఎ

బిట్రగుంట, సెప్టంబర్8, ప్రభాతవార్తః బోగోలు మండలం కొండబిట్రగుంట శ్రీప్రసన్నవేంకటేశ్వరస్వామి ఆల య మాజీ కమిటి చైర్మన్ వై.సి.పినేత పాశం.రవీంద్రబాబును కావలి ఎం.ఎల్.ఎ రామిరె డ్డి.ప్రతా ప్‌కుమార్‌రెడ్డి బుధవారం రాత్రి పరామర్శించారు. ఇటీవల స్వల్ప అస్వస్తతకుగురై నెల్తూరు ప్రవేటు వైద్య శాలలో చికిత్స పొందడంతో ఆయన యోగక్షేమాలను అడిగితెలుసుకున్నారు. ఆయన వెంట మండల వై.సి.పి కన్వీనర్ మద్దెబోయిన వీరరఘు, విశ్వనాదరావుపేట ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు నేతలు గం డూరి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘ మీడియా చైర్మన్‌గా చక్కా కేశవ

కందుకూరు, సెప్టెంబర్8, ప్రభాతవార్త ఆర్యవైశ్య సంఘానికి చెందిన మీడియా చైర్మన్‌గా కందుకూరుకు చెందిన చక్కా కేశవరావును నియమించారు. గురువారం ఒంగోలు లోని వైశ్య భవన్‌లో జరిగిన సమావేశంలో ఆసంఘం నేతలు కేశవరావును నియమించారు. ఈమేరకు ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్ర మంలో ఏపి ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్, ఆ సంఘం నాయకులు దేవకి వెంకటేశ్వ ర్లు, పల్లపోతు వెంకటేశ్వర్లు, కాశీ రంగనాధజనార్ధన్ పలువురు హాజరైయా య రు.

ప్రభుత్వం అందించే పౌష్టికాహారం సద్వినియోగం

కోవూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలోని గర్భవతులు బాలింతలు తప్పనిస రిగా పౌష్టికాహారాన్ని తీసుకోవాలని గ్రామ రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు తెలిపారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పౌష్టికాహార మాసోత్సవాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రభు త్వం ద్వారా బలవర్ధకమైన పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నారని, గర్భవతులు , బాలింతలు, పిల్లలు సద్విని యోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ టీచర్లు సుజాత, తదితరులు తక్కువ ఖర్చుతో లభించే వస్తువులతో వివిధ రకాల పౌష్టికాహారాన్ని తయారు చేసి గర్భవతులకు, బాలింలకు అందించారు. ప్రభుత్వం అందించే వివిధ పథకాలకు సంబంధించి ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు ఉన్నారు.

ఈ -క్రాప్ నమోదు వలన అనేక ఉపయోగాలు

కోవూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో ఉన్న రైతులు ఈ క్రాప్ నమోదుకు పూర్తిస్థాయిలో సహకరించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజా త అన్నారు. కోవూరులోని కార్యాలయంలో గురువారం ఆమె మాట్లాడుతూ సబ్ డివిజన్ పరిధిలో ఈ సీజన్‌కు 36 వేల ఎకరాల్లో పంటలు వేయగా ఇప్పటివరకు 27,500 ఎకరాలకు ఈక్రాప్ నమోదు చేయడం జరిగిం దన్నారు. మిగిలిన రైతులు కూడా ఈ క్రాప్ నమోదుకు సహకరించడం వలన వారికి ఎన్నో ఉపయోగాలు ఉన్నాయన్నారు. ఆయా ప్రాంతాల్లోని వీఏఏలు రైతులకు పూర్తిస్థాయిలో వివరించి వారంలోగా నూరుశాతం ఈ క్రాప్ నమోదు చేసేలా దృష్టి

డెల్టాకు 15వేల క్యూసెక్కుల వరదనీరు

అనంతసాగరం, సెప్టెంబర్8, ప్రభాతవార్తః ఎగువప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు సోమశిల జలాశయానికి భారీగా వరదనీరు వచ్చి చేరుతోంది. ప్రస్తుతం జలాశయంలో 72టిఎంసిల నీరు నిల్వ ఉంది. పైట్టు ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు జలాశయానికి గురువారం నాటికి 40వేల క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరుతోంది. అప్రమత్తమైన ప్రాజెక్టు అధికారులు ఎస్ఇ బసిరెడ్డి వెంకటరమణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహజంచి 11,12 క్రస్ట్‌గేట్ల ద్వారా 15వేల క్యూసెక్కుల వంతున నీటిని డెల్తాకు విడుదల చేశారు. ఈసందర్భంగా ఎస్ఇ మాట ఆలడుతూ ప్రస్తుతం ఎగువప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వరదనీరు భారీగా వచ్చి చేరుతుందనిజలాశయం పరిసర ప్రాంతల వారు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. జలాశయం వద్ద జరుగుతున్న ఆప్రాన్‌పనులను తాత్కాలికంగా నిలుపుదల చేయాలని గుత్తేదారులను ఆదేశజంచామన్నారు. ఈకార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బొమ్మిరెడ్డి దశరధరామిరెడ్డి, డిఇ రవీంద్రబాబు, జెఇ రామ్మోహన్‌రెడ్డి, సాయికృష్ణ , కన్ట్రక్షన్ మేనేజనర్ వెంకిరెడ్డి, వైసిపి నాయకులు గుండుబోయినవెంకటరమణ, గుండుబోయిన కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

మనుబోలులో రెవెన్యూ సదస్సు

మనుబోలు, సెప్టెంబరు8 ప్రభాతవార్త రెవిన్యూ సదస్సులో వచ్చిన అర్జీలను పరిష్కరిస్తామని ఆర్డీవో మలోల తెలిపారు. స్థానిక మనుబోలు తహశీల్దార్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, జిల్లా కలెక్టరు స్పందనలో వచ్చిన అర్జీలను సదస్సుల్లో పరిష్క రిస్తున్నామన్నారు. అర్జీలను పరిశీలించి పది రోజుల్లో తొలగిస్తామన్నారు. చుక్కల భూముల సమస్యలను త్వరలో పరిష్కరిస్తామన్నారు. తహశీల్దార్ సుధీర్ మాట్లాడుతూ, మండలంలో అపరిష్కృతంగా ఉన్న భూస మస్యలు కోసమే సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి గుండాల వజ్రమ్మ, జడ్పీటిసి చిట్టమూరు అనితమ్మ, సర్పంచ్ కంచి పద్మమ్మ ఉపసర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిటిసిలు రాజేశ్వరి, కల్పన. డిప్యూటి తహశీల్దార్ బాలకొండమ్మ, విఆర్వో నాగార్జునరెడ్డి, సర్వేయర్ గోపికృష్ణ, వైకాపా నాయ కులు చిట్టమూరు అజయ్‌కుమార్‌రెడ్డి, బొమ్మిరెడ్డి హరిగోపాల్‌రెడ్డి, సాయిమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

సైదాపురం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త: గ్రామాల్లో విధులు నిర్వర్తిస్తున్న సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ తెలిపారు. మండలంలోని గులించర్ల గ్రామం లో ఉన్న గ్రామ సచివాలయాన్ని గురువారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన లబ్దిదారులకు అందేలా గ్రామాల్లో సచివాలయాలను ప్ర వేశపెట్టడం జరిగిందని, విధులు నిర్వర్తించే సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటించి యూని ఫామ్, బ్యాడ్జిలు తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు వైష్ణవి, అవినాష్ తదితరులు ఉన్నారు.

సచివాలయం, రైతు భరోసా కేంద్రం పరిశీలన

సైదాపురం, సెప్టెంబరు 8, ప్రభాతవార్త: మండల పరిధిలోని అనంతమడుగు, లింగసముద్రం గ్రామాల్లోని సచివాలయం, రైతు భరోసా కేంద్రాలను మండల వ్యవసాయ శాఖ అధికారిణి హైమావతి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె హాజరు పట్టికలను, రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అనంతమడుగు, లింగసముద్రం సచివాలయాలకు ప్రత్యేక అధికారిగా నియమించడం వలన సచివాలయాన్ని పరిశీలించడం జరిగిందని తెలిపారు. విధులు నిర్వర్తించే సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే రైతు భరోసా కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆమె వెంట సచివాలయ సిబ్బంది, వ్యవసాయ సహాయకులు ఉన్నారు.

ఆర్ట్, ఆర్ట్‌బ్యాంక్, సరోగసీ సంస్థలతో సమీక్షా సమావేశం

నెల్లూరు సెప్టెంబర్ 8, ప్రభాతవార్త-వైద్యం వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, రాష్ట్ర నోడల్ అధికారి (పిసి అండ్ పిఎన్‌డిటి) ఆదేశాలతో నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయంలో గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి ఎం.పెంచలయ్య రీప్రొడక్టివ్ టెక్నాలజీ, అసిస్టెంట్ రీప్రొడక్టివ్ బ్యాంక్, సరోగసి నిర్వాహకుల సంస్థల వైద్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్ట్, ఆర్ట్ బ్యాంక్, సరోగసి (నియంత్రణ)లింగస్థ నిర్ధారణ చట్టం 2021లో ఆం ధ్రప్రదేశ్‌లో అమలు జరిగిందని, ఈ జిల్లాలో ఆర్ట్ ఆర్ట్‌బ్యాంక్, సరోగసిలను ఏర్పాటు చేసుకోవాల నుకున్నవారు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఆర్ట్ క్లినిక్‌ల ఏర్పాటు ఫీజు రూ.50వేలు, ఆర్ట్‌బ్యాంక్‌కి రూ.50వేలు, సరోగసికి రూ.2లక్షల ప్రకారం రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. ఆన్‌లైన్‌లో నమోదు తదుపరి జిల్లా బృందం తనిఖీ చేసి సర్టిఫికేట్ జారీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సమీక్షా సమావేశంలో లీగల్ కన్సల్టెంట్‌రూప, ఆర్ట్, సరోగసి యాక్ట్ కమిటీ సభ్యులు ఎన్‌జీఓ కవితరెడ్డి, డాక్టర్ ప్రభావతి, డెమో శ్రీనివాసులు, నరసింహరావు, హెచ్ఈఈఓ, హెల్త్ ఎడ్యుకేటర్ సునీత, క్లినిక్‌లు నిర్వహించబోవు వైద్యులు పాల్గొన్నారు.

మహ్మదాపురంలో దంత సమస్యలు అవగాహన సదస్సు

పొదలకూరు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త మండలంలోని మహ్మదాపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలో జిల్లా పరిషత్ హైస్కూల్ నందు గురువారం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ రమేష్ ,డాక్టర్ నరసింహరావు అధ్యక్షతన దంత సమస్యల గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో పాల్గొన్న దంత వైద్యురాలు డాక్టర్ రాధా మాట్లాడుతు దంత సమస్యలు రాకుండా వుండాలంటే ప్రతి రోజు ఉదయం, రాత్రి వేళలలో ఖచ్చితంగా బ్రెష్ చేయాలని తదుపరి గోరువెచ్చని ఉప్పునీటితో నోటిని శుభ్రపరచుకోవాలని సూచించారు. దంత సమస్యలు ప్రాథమికంగా ఉన్నప్పుడు చికిత్స చేయించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రతి సోమవారం, బుధవారం, శనివారం, దంతవైద్యులు పొదలకూరు సామాజికి ఆరోగ్యకేంద్రం నందు, ప్రతి గురువారం మహ మ్మదాపురం ప్రాథమిక ఆర్యోకేంద్రం నందు వైద్యులు అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు శ్రీనివాసులు, మస్తాన్‌బి, ఆర్యోసహాయకులు పెంచలమ్మ, మజహార్, ఆశాకార్యకర్తలు రత్నమ్మ సుజాత పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం బాయికాట్ చేసిన సర్పంచ్‌లు

బుచ్చి సెప్టెంబర్ 8 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నరసింహరావు అభివృద్ధి నివేదిక చదివి వినిపించారు.ఈనేపద్యంలో జొన్నవాడ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య,కట్టుబడిపాళెం సర్పంచ్ సోము నిర్మల, చెల్లాయపాళెం సర్పంచ్ రజినికాంత్ ఇస్కపాళెం సర్పంచ్ పంచాయితీలకు జీతాలు కూడా ఇవ్వలేకపోతున్నామని నిరసన వ్యక్తం చేశారు.డబ్బులు వడ్డీలకు తెచ్చి జీతాలు ఇస్తున్నామని అన్నారు. 15 వ ఆర్థిక సంఘం నిదులు ఏమౌతున్నాయని ప్రశ్నించారు.మొదటి సిఎఫ్ఎంఎస్ అకౌంట్ చేయమన్నారు.మరలా పిఎంఎఫ్ అకౌంట్ చేయండి కేంద్రం నుండి నేరుగా సర్పంచ్ అకౌంట్‌లో నిధులు పడతాయని చెప్పారు.ఇంతవరకు అటువంటిది ఏమి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయితీ సర్పంచ్‌లకు విరుద్దంగా వ్యవహరిస్తుందని వారు నిరసన వ్యక్తం చేసి బాయికట్ చేశారు. వెంటనే స్పందించిన ఎంపిడిఓ నరసింహరావు ఈవిషయం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కరిస్తామని హామి ఇచ్చారు.టిడిపి సర్పంచ్‌లు సమావేశాన్ని బాయికట్ చేసి బయటకు వెళ్లిపోయారు. అనంతరం బిజెపి ఎంపిటిసి సభ్యులు చేవూరు వినయ్‌నారాయణ మాట్లాడుతు వ్యవసాయశాఖ ద్వారా రైతులకు సబ్సిడికింద జింకు,టార్పల్ పట్టలు, స్పేయర్లు, గతంలో ఇచ్చేవారని ప్రస్తుతం అవి ఏమి ఇవ్వడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కొన్ని పురుగుమందుల షాపులలో ఎక్స్‌ఫర్ అయిన మందులు అమ్ముతున్నారని ఆయన ఆరోపించారు.వెంటనే స్పందించి అగ్రికల్చర్ ఏఇ సురేంద్రరెడ్డి మాట్లాడుతు సబ్సిడి స్పేయర్లు,జీలుగ వీటిన్నింటి కోసం ఇండెంట్ పెట్టి వున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఏ ఇ మాట్లాడుతు రైతులకు ఇ - పంట నమోదు చాలా కీలకమని సూచించారు. ఈకార్యక్రమంలో పంచాయితీరాజ్ ఏఇ శ్రీనివాసులురెడ్డి,ట్రాన్స్‌కో ఏఇలు దయానంద్,సురేష్,చిన్నయ్య,హౌసింగ్ ఏఇ గౌస్‌మొహుద్దీన్ ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు సునీత,శకుంతల, ఎంపిటిసి సభ్యులు,సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కరుణాకర్ భార్యకు ఇంటి స్థల పట్టా అందజేసిన ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

కావలి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త కావలి ముసునూరుకు చెందిన దుగ్గిరాల కరుణాకర్ భార్య నిరోషకు ఇంటి స్థల పట్టాని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి అందజేశారు. ఇటీవల దళిత యువకుడు దుగ్గిరాల కరుణాకర్ ఆత్మహత్య చేసుకున్న విఇయం విధితమే. గురువారం ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి,కావలి ఆర్డీవో శీనానాయక్‌లు కరుణాకర్ ని వాసానికి వెళ్లారు. కరుణాకర్ చిత్రప టానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కరుణాకర్ భార్య నిరోషకు ఇంటి స్థల పట్టాని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. కరుణాకర్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటా మన్నారు. గతంలో ఆ కుటుంబానికి 4 లక్షల 25 వేల రూపాయల నగదు వారి బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. వారికి అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గంధం ప్రసన్నాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

సూరాయపాళెం గ్రామస్తులు అప్రమత్తంగా ఉండండి

పొదలకూరు సెప్టెంబర్ 8 ప్రభాతవార్త సోమశిల రిజర్వాయర్ నుండి నీటిని వదులుతున్న కారణంగా పెన్నానదిపరివాహక ప్రాంతమైన సూరాయపాళెం గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పొదలకూరు రెవిన్యూఅధికారులు ఆగ్రామంలో గురువారం దండోరా వేయించి ప్రజల్ని అప్రమత్తం చేశారు.రాయలసీమ ప్రాంతాలలో కురుస్తున్న వర్షాలకు సోమశిల జలాశయానికి భారీగా వరదనీరు చేరుతుండడంతో జలాశయం నుండి నీరు విడులౌతున్న కారణంగా పరివాహక ప్రాంతాల ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

నీట్ ఫలితాల్లోమెరిసిన విద్యా తేజం

వింజమూరు, సెప్టెంబర్8,ప్రభాతవార్త: వింజమూరు పంచాయతీ పరిధిలోని బిసి కాలనీలో నివాసముం టున్న కందవరపు పవన్‌కుమార్ బుధవారం విడుదలైన నేష నల్ ఎల్జిబులిటీ కం ఎంట్రన్స్ టెస్ట్ ఫలి తాల్లో 720మార్కులకు గాను 511 మార్కులు సాధించి వింజమూరు కీర్తి ప్రతిష్టను నలుదిశలా విస్తరింపచేశాడు. పవ న్‌కుమార్ తల్లిదండ్రులు మధుసూధన్, విజయ ఆర్ఎంపి వైద్య వృత్తిలో స్థిరపడి పవ న్‌కుమార్‌ను ఉన్నత చదువులు లక్ష్యంగా విద్యాభ్యాసం వైపు నడి పించారు. పవన్‌కుమార్ తల్లిదండ్రులు ఒకసామాన్యజన్మించి వారి పిల్లలను ఉన్నత చదు వు లను చదివించాలనే లక్ష్యంతో కష్టపడిచది విం చారు. పవన్‌కుమార్ విద్యాభ్యాసం వింజమూరులోని శ్రీనే తాజీ వికాస్ విద్యావిహార్‌లో 10వ తరగతి , ఇంటర్ నెల్లూరు నారాయణ విద్యాసంస్థల్లో విద్యాభ్యాసం చేశాడు. చదువుల్లో ఉన్నతంగా రాణిస్తున్న పవన్‌కుమార్‌కు ఎల్లప్పుడూ ఎలాంటి లోటు రాకుండా చూశారు. తల్లి దండ్రుల ఆశయసాధనకు ప్రతీకగా ఎంతో శ్రద్ధతో కష్టంగా కాకుండా ఇష్టపడి చదివి అత్యుత్తమ మార్కులను సాధించి బిసిఎ కోటాలో డాక్టర్ కోర్సు చేయనున్నారు. నీట్‌లో మంచి మార్కులు సాధించడంతో పవన్‌కుమార్ ను వారి తల్లిదండ్రులను ప్రత్యేకంగా వారి శ్రేయోభిలాషులు, కుటుంబసభ్యులు అభినందించారు.

సర్పంచ్‌గా గెలవలేని లోకేష్‌నాయుడు ముఖ్యమంత్రి అవుతావా

కావలి, సెప్టెంబరు 8 ప్రభాతవార్త సర్పంచ్‌గా కూడా గెలవలేని నారా లోకేష్‌నాయుడు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి ఎలా అవుతాడని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఎద్దేవ చేశారు. కావలి వైసిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి నారా లోకేష్‌పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రానికి శాశ్వత ముఖ్యమంత్రి అన్నారు.నీకు, మీ తండ్రి నారా చంద్రబాబునాయుడుకు ఇక అధికారం ఒక కలగానే మిగిలిపోతుందన్నారు. తెలుగుదేశం పార్టీకి జూనియర్ ఎన్టీఆర్ దిక్కు అని తెలిపారు. కేంద్ర హోం శాఖ మంత్రి జూనియర్ ఎన్టీఆర్‌ని గుర్తించారన్నారు. తండ్రి, కొడుకు ఇక ఇంటికే అని ఎద్దేవ చేశారు.గతంలో దగదర్తి మండలానికి చెందిన బిసి కులానికి చెందిన వడ్డెర మహిళ భర్త చనిపోవడానికి కారణం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు, ఆయన సోదరుడు రవీంద్రనాయుడులు అని తెలిపారు. అప్పుడు కూడా నారా లోకేష్ శవ రాజకీయాలు చేయడానికి వచ్చి ఆ మహిళకు 5 లక్షల రూపాయల చెక్కు కూడా ఇచ్చాడన్నారు.అయితే ఆమె భర్త హత్యకు కారణం దగదర్తి మండల వైసిపి నాయకుడు తాళ్ళూరు ప్రసాద్‌నాయుడు అని చెప్పాలని మాలేపాటి సుబ్బానాయుడు ఆ మహిళకు చెప్పాడన్నారు. ఆ విధంగా చెప్పడానికి ఆ మహిళ నిరాకరించడంతో లోకేష్‌బాబు ఇచ్చిన చెక్కును తీసుకెళ్లారన్నారు. ఇప్పటి వరకు ఈ 5 లక్షల రూపాయల చెక్కు లోకేష్‌నాయుడుకు గుర్తుకు రాలేదా అన్నారు. అన్ని వర్గాల ప్రజలు అండగా వుండబట్టే 151 సీట్లలో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాడన్నారు. ముసునూరుకు చెందిన దళిత సోదరుడు కరుణాకర్ బాకీ వుండేది అంతా కూడా మీసామాజిక వర్గానికి చెందిన టిటిపి నేతలేనన్నారు. కరుణాకర్ మరణానికి కారణం కూడా మీ సామాజిక వర్గానికి చెందిన వడ్డీ వ్యాపారస్తులేనన్నారు. కరుణాకర్ కుటుంబానికి ఈ లోకేష్‌నాయుడు ఏమి చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు. శవ రాజకీయాలు చేయడంలో నారా చంద్రబాబునాయుడు, లోకేష్‌నాయుడులు ముందు వుంటారన్నారు. ఈ రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి వున్నంత వరకు మీ అబ్బకొడుకులకు ముఖ్యమంత్రి అయ్యే చాన్స్‌లేదని హెచ్చరించారు. కావలి రూరల్ మండలం ఒట్టూరు గ్రామానికి చెందిన నారాయణ కుటుంబం టిడిపి నేత గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి బావ వేలూరు జయచంద్రనాయుడుకి 34 లక్షల రూపాయలు బాకీ పడిందన్నారు. దీంతో గత నాలుగు సంవత్సరాలుగా రొయ్యలను తీసుకొని అతనే అమ్ముకుంటున్నాడన్నారు. రొయ్యల అమ్ముకొని 5 కోట్ల రూపాయలు తీసుకున్నా ఇంకా కోటి రూపాయలు బాకీ వుందని వారిని వేధిస్తున్నారన్నారు. జయచంద్రనాయుడు వల్ల వారి కుటుంబానికి ప్రాణహాని వుందని వారు చెప్పారన్నారు. లోకేష్ నాయుడు సామాజిక వర్గానికి చెందిన వారు ఈ విధంగా ప్రజలను జలగల్లా పీడిస్తున్నారో చూడాలని తెలిపారు. వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పందిటి కామరాజు, జిల్లా కార్యదర్శి గంధం ప్రసన్నాంజనేయులు, వైసిపి నేతలు పరుసు మాల్యాద్రి, చేవూరు కిరణ్‌కుమార్, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఈ-ఫామ్ రైతులకు ఎంతో ఉపయోగకరం

కోవూరు, సెప్టెంబరు 8 ప్రభాతవార్త : రైతులు తాము పండించిన పంటలను ఈ-ఫామ్‌లో నమోదు చేసుకుంటే వారికి ఎంతో ఉపయోగకరమని మార్కెటింగ్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ పి. అనిత కుమారి అన్నారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామంలోని ప్రగతి యువకేంద్రం రైతుల ఉత్పత్తి కేంద్రంలో గురువారం జిల్లాలోని అన్ని మండలాల్లో ఉన్న ఎఫ్ఈవోలతె ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏ పంటలు పండించిన రైతులైనా తాము పండించిన పంటలను ఇందులో నమోదు చేసుకుంటే మధ్యలో దళారుల బెడద లేకుండా అమ్ముకునే అవకాశముంటుందన్నారు. ఏయే ప్రాంతాల్లో ఏ వస్తువుకు డిమాండ్ ఉందో సులువుగా తెలుసుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. తద్వారా రైతులు పండించిన పంటకు సరైన గిట్టుఆటు కల్పించేలా అవకాశం ఉంటుందన్నారు. ఈ -ఫామ్‌లో నమోదుకు రైతులు ఎవరికీ కమిషన్ కూడా ఇవ్వాల్సిన అవసరం కూడా లేదన్నారు. గ్రామస్థాయి నుంచి రైతుల దగ్గర ఏయే పంటలు పండించారో ఆ ప్రాంతంలోని ఎఫ్ఈవోల ద్వారా తెలుసుకుని తద్వారా రైతుకు మంచి ధర కల్పించేలా చర్యలు తీసుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. అయితే ఈ సందర్భంగా రైతులు తాము పండించిన పంటలకు నాణ్యత పరంగా ఉండాలన్నారు. ఎఫ్ఈవోలను పూర్తిస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, ఇందుకు ప్రభుత్వం కూడా అన్ని విధాల సహకారం అందిస్తుందన్నారు. ముఖ్యంగా రైతులు కూడా మార్కెట్‌లో ఏయే సరుకులకు డిమాండ్ ఉందో పూర్తిగా అవగాహన చేసుకుని అటువంటి పంటలపైన దృష్టి సారిస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. రైతుల ఆదాయాన్ని ఘననీయంగా పెంచడమే మార్కెటింగ్ శాఖ లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. కందుకూరు మార్కెటింగ్ శాఖ ఏడీ రవికుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ఎఫ్ఈవోలంతా లేగుంటపాడు గ్రామంలోని ఎఫ్ఈవోలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ భూపేష్‌రెడ్డి యువకుడైన రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ కారణంగా ఈ ప్రాంతంలోనే ఎఫ్ఈ వో లందరికి అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. మార్కెటింగ్ శాఖ ఇస్తున్న ఈ అవకాశాలను ఎఫ్ఈవోలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోవూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ కార్యదర్శి జగదీష్, ఉద్యావన శాఖ అధికారి ఖలీల్ తదితరులు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ప్రాంతాల ఎఫ ఈవోలు పాల్గొన్నారు.

గడపగడపకు ప్రభుత్వం మంచి కార్యక్రమం

ఇనమడుగు(కోవూరు,) సెప్టెంబరు 8 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి మేదస్సులో నుంచి వచ్చిన గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమం ద్వారా తాము ఎన్నో విషయాలను తెలుసుకోవడం జరిగిందని కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక ఇనమడుగు పంచాయతీ పరిధిలోని మిక్స్‌డ్ కాలనీ, తదితర ప్రాంతాల్లో గురువారం గపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి వెళ్లి వారిని స్వయంగా పలకరించడం వలన ప్రభుత్వం ద్వారా ఎంతమేర లబ్ది పొందారు, ఇంకఆ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకునేందుకు వీలు ఉంటు ందన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పథకాలను అర్హత కలిగిన వారి ముంగిటకే చేర్చేలా ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించి ఈ వ్యవస్థ మిగతా రాష్ట్రాలకు ఆదర్శప్రాయంగా నిలిచిందన్నారు. పార్టీలకతీతంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రసభుత్వం ద్వారా నేరుగా లబ్ది పొందడం ఈ ప్రభుత్వంలోనే జరిగిందన్నారు. ఈ ప్రాంతంలో సైడు కాలువల నిర్మాణానికి 5 లక్షల మేర నిధులను మంజూరు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నిరంన్‌బాబురెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, నాగార్జున కన్‌స్ట్రక్షన్స్ అధినేత వసంత్‌కుమార్‌రెడ్డి, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జున్‌రెడ్డి, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి, ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి, నేతలు నందగోపాల్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, విష్ణుప్రసాద్, శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కళ్యాణి, గ్రామ సర్పంచ్ ప్రమీలమ్మ, వెంకటరమణయ్య, ఎంపీడీవో శ్రీహరి, ఈవోపీఆర్డీ కల్పన, డీఈ ఆర్‌డబ్ల్యూఎస్ లీలా ప్రకాష్, ఏఈలు పరమేశ్వరలింగం, భాస్కర్‌రెడ్డి, వినయ్, కోవూరు సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై వెంకటేశ్వరరావు గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు ఉన్నారు. , తదితరులు ఉన్నారు.

విద్యార్థిని సాజిదా కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

వింజమూరు,సెప్టెంబర్8,ప్రభాతవార్త: వింజమూరు బాలుర ఉన్నతపాఠశాలలో 7వ తరగతి చదువుతున్న షేక్ సాజిదా బుధవారం హఠాన్మరణం చెందిన విషయం తెలిసిందే. కాగా విషయం తెలుసుకున్న ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి శాంతకుమారిలు సాజిదా

కుటుంబ సభ్యు లను పరామర్శించారు. ఎమ్మెల్యే విద్యార్థిని ఇంటి వద్దకు వెళ్ళగానే విద్యార్థిని తల్లి రెహనా కన్నీరు మున్నీరుగా విలపించారు. రెహనాను ప్రచారకార్యదర్శి శాంతకుమారి ఓదార్చారు. మీకు మేము అండగా ఉంటా మని, ఎలాంటి కష్టం వచ్చినా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. అల్లారుముద్దుగా తిరుగుతున్న పసిబిడ్డ అల్పాయుష్షుగా పోవడం బాధాకరమని, తల్లిదండ్రులకు కడుపుకోత మిగిల్చిందన్నారు .ఈ విషయాన్ని గు రించి ఎక్కువగా బాధించక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని శాంతకుమారి ఓదార్చారు. అనంతరం తక్షణ సాయం కింద 50వేల రూపాయల నగదును అందజేశారు. విద్యార్థిని తండ్రి ఖాజాహుసేన్ సౌదీకి వెళ్ళి ఉండడంతో గురువారం మధ్యాహ్నంకు స్వగ్రామానికి చేరుకున్నాడు. బిడ్డ మృతదేహాన్ని చూసి ఆ తల్లిదండ్రులు వెక్కివెక్కి ఏడ్వడం అక్కడికి వచ్చినవారందరి కంట కన్నీరుపెట్టించింది. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, నాయకులు భోజనపు గోపి, రాజారెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, పెంచలరెడ్డి, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జేసీతో వెంకటగిరి ఎమ్మెల్యే బేటీ

నెల్లూరు కలెక్టరేట్, సెప్టెంబరు 8 ప్రభాతవార్త వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్‌తో బేటీ అయ్యారు. సోమశిల జలాశయం నుండి కండలేరు జలాశయానికి నీటి విడుదల నేపథ్యంలో మార్గమధ్యంలో ముంపుకు గురయ్యే గ్రామాలకు సంబంధించిన సమస్యలపై ఆయన ఈ సందర్భంగా జేసీతో చర్చించారు. కలెక్టరేట్‌లోని జేసీ ఛాంబర్‌తో జేసీతోపాటు వున్న తెలుగుగంగ స్పెషల్ కలెక్టర్ బాపిరెడ్డి, రాపూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుధాకర్, నెల్లూరు ఆర్‌డిఓ మలోలతో ఆయా సమస్యలపై చర్చించిన ఎమ్మెల్యే నియోజకవర్గంలోని ఇతర సమస్యలను జేసీ దృష్టికి తీసుకొచ్చారు. ఇక ఈనెల 15న జరుగనున్న వెంకటగిరి పోలేరమ్మ జాతర మహోత్సవానికి హాజరుకావాలని ఆనం రామనారాయణరెడ్డి ఈ సందర్భంగా ఆయా అధికారులను ఆహ్వానించారు.

నీట్ ఫలితాలలో నారాయణ విద్యార్థుల అద్భుత ప్రతిభ

నెల్లూరు సెప్టెంబర్ 7 ప్రభాతవార్త-విద్య కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన నీట్-2022 పరిక్షా ఫలితాలలో నెల్లూరు నారాయణ మెడికల్ అకాడమికి చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. జాతీయ స్థాయిలో ఓపెన్ కేటగిరిలో ఉత్తమ ర్యాంకులు కైవసం చేసుకుని అగ్రగామిగా నిలిచారు. నారాయణ మెడికల్ అకాడమికి చెందిన వి.తన్వూహ 695 మార్కులు సాధించి 122వ ర్యాంకును కైవసం చేసుకోగా మరో విద్యార్థి బి.లలిత ఆదిత్య 690 మార్కులతో 268 వర్యాంకును కైవసం చేసుకున్నారు. అలాగే బి.చక్రిక 682 మార్కులతో 625వ ర్యాంకు, కె.బిందు ప్రనీశ్వని 680 మార్కులతో 894వ ర్యాంకు, టి.సాయి ప్రీతి 675 మార్కులతో 1128వ ర్యాంకు సాధించి అగ్రస్థానంలో నిలిచారు. ఈసందర్భంగా నెల్లూరు నగరంలోని స్థానిక గోమతినగర్ నారాయణ విద్యాసంస్థల ప్రధాన కార్యాలయంలో జరిగిన అబినందన కార్యక్రమానిక సంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పాల్గొని విద్యార్థులను పుష్పగుచ్చాలతో అభి నందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నారాయణ విద్యార్థులు ఎలాంటి పోటీ పరిక్షల్లోనైనా మంచి ఫలితాలను అందిస్తున్నారని చెప్పారు. నారాయణ విద్యార్థులకు అన్ని విభాగాల్లో ప్రత్యేక శిక్షణతోపాటు మైక్రో షేడ్యూల్ ద్వారా ప్రణాలికాబద్ధమైన భోదనా పద్ధతులను అవలంబిస్తున్నామన్నారు. విద్యా విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. గురువారం ప్రకటించిన నీట్ ఫలితాలలో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు జాతీయ స్థాయిలో వివిధ కేటగిరిలలో 250మంది మెడికల్ సీట్లు సాధించడం గర్వకారణమన్నారు. విదా ర్యర్థుల కృషి అద్యాపకుల విధానపరమైన భోదనతో ఇంతటి ఘన విజయాన్ని సాదించామని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో డీన్‌లు, ప్రిన్సిపాల్స్, అద్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నీట్-2022 ఫలితాల్లో సత్తాచాటిన విశ్వసాయి విద్యార్థులు

నెల్లూరు,సెప్టెంబరు8 ప్రభాతవార్త-విద్య ఎన్‌టిఏ విడుదల చేసిన నీట్-2022 ఫలితాల్లో నగరంలోని స్థాని క విశ్వసాయి కళాశాల విద్యార్థులు అత్యుత్తమ పర్సంటైల్స్ తోపాటూ అత్యధిక మార్కులు సాధించి సత్తా చాటారు.పి.భవ్యశ్రీ 642మార్కులు,కె.రుషిక 628మార్కులు,ఎ.పద్మావతి 613 మార్కులు సాధించి జయ కేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా కళాశాలలో ర్యాంకర్లుకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. విశ్వసాయి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.సత్యనారాయణ మాట్లాడుతు తమ కళాశాల నుండి 102మంది విద్యార్థులు ఎంబిబిఎస్, బిడిఎస్ లలో చేరేందుకు అర్హత సాధించటం జరిగిందని ఇది తమకెంతో గర్వ కారణమన్నారు. ఒకే కళాశాల నుండి సుమారు 102మంది వైద్యవిధ్యను అభ్యశించేందకు ఎంపిక కావటం అభినందనీయమని, ఇది మరే విద్యాసంస్థలకు సాధ్యం కాని విజయమన్నారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ, ఓత్తిడి లేని విద్యను సరళతరంగా విద్యార్థులకు బోదించటం, విద్యాబోధనలో నూతన టెక్నాలజీని వినియో గించటం వంటి అంశాలు తమ విజయానికి కారణమన్నారు. విద్యాసంస్థల వెస్‌చైర్మన్ జి.కృష్ణమోహన్ మా ట్లాడుతు నీట్ లో తమ విద్యార్థులు ప్రతిభ కనపరచటం ఆనందంగా ఉందన్నారు. ఇప్పటి వరకు వేల సం ఖ్యలో వైద్య విద్యార్థులు తయారు చేసిన ఘనత తమదేనన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమపై పెట్టు కున్న నమ్మకాన్ని నిలబెట్టు కున్నామని స్పష్టంచేశారు. అనంతరం ర్యాంకర్లలకు మిఠాయిలను తినిపించి వారి ఆనందాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్‌పర్సన్ ఎన్.రుక్మిణి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల భవనానికి ఎమ్మెల్యే కోటంరెడ్డి శంకుస్థాపన

నెల్లూరురూరల్, సెప్టెంబరు8 ప్రభాతవార్త నిరుపేదల ఆర్థికాభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. రూరల్ పరిధిలో రెండవ విడత గడపగడపకూ - మనప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం 1వడివిజన్ స్థానిక కోడూరుపాడులోనిర్వహించారు. అందులోభాగంగా స్థానికంగా రూ.2.58కోట్ల అంచనాలతో మంజూరయిన పాఠశాల భవనానికి మేయర్ స్రవంతి జయవర్ధన్‌తో కలసి ఎమ్మెల్యే కోటంరెడ్డి శంకుస్థాపన చేశారు. ప్రజలు వివిధ సమస్యలను ఎమ్మెల్యే కోటంరెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాలైన ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటి విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేలా రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహనరెడ్డి విద్యావ్యవస్థను తీర్చిదిద్దారన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యావ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. శిధిలావస్థలో ఉన్న పాఠ శాలలను అందంగా తీర్చిదిద్దడమే కాక ఉత్తమ విద్యను అందించేందుకు వైకాపా ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల ఆర్థికాభివృద్ధే వైకాపా ప్రభుత్వ ధ్యేయమని, ఆమేరకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయమని, రూరల్ నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వివరించారు. **సమాధులతోట పరిశీలన:** అల్లీపురం వద్ద రూ.2.5కోట్ల అంచనలతో నిర్మిస్తోన్న క్రిస్టియన్ సమాధులతోట పనులను మేయర్ స్రవంతి జయవర్ధన్‌తో కలసి ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పరిశీలించారు. అక్టోబరు నెలాఖరుకు పనులు పూర్తవుతాయని, నవంబరు రెండవ తేదీ సమాధుల పండుగ రోజున ప్రారంభిస్తామని ప్రకటించారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు కోడూరు కమలాకరరెడ్డి, లేబూరు పరమేశ్వరరెడ్డి, వాల్మేటి లక్ష్మీనారాయణరెడ్డి, యనమల హరియాదవ్, స్థానిక కార్పోరేటర్లు జోనా నాగరాజు, రామ్మోహన్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అపోలోలో గర్భిణీకి అరుదైన శస్త్రచికిత్స

నెల్లూరు సెప్టెంబర్ 8, ప్రభాతవార్త-వైద్యం నగరంలోని తమ ఆసుపత్రిలో హైరిస్కుతో కూడి ప్రమాదంలో ఉన్న గర్భిణీకి అరుదైన శస్త్రచికిత్స చేసి తల్లి, బిడ్డను కాపాడామని అపోలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్